
సాక్షి
తూర్పుగోదావరి

ఆదివారం । 21 । మే । 2023



12,368 క్యూసెక్కుల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం 12,368 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.60 అడుగులుగా ఉంది.



రూ.లక్ష విరాళం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనృసింహుని ఆలయంలో సుదర్శన హోమానికి కడియం ఉపేంద్రరావు, నాగ రేణుక దంపతులు (తణుకు) రూ.లక్ష విరాళం సమర్పించారు.

గరిష్ఠం/కనిష్ఠం
41.0° / 26°

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమహేంద్రవరం	41.0	26.0
కాకినాడ	38.6	28.3
అమలాపురం	38.1	27.0

న్యూస్‌రీల్

సీఎం పర్యటన విధులు నిబద్ధతతో నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత. చిత్రంలో జేసీ తేజ్‌భరత్

సీటీఆర్‌ఐ (రాజమహేంద్రవరం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 24న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో.. అధికారులు తమకు కేటాయించిన విధులను నిబద్ధతతో నిర్వహించాలని కలెక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. సీఎం పర్యటనపై జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్‌తో కలసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆమె సమీక్షించారు. ఈ నెల 24న కొవ్వూరులో నిర్వహించే జగనన్న విద్యాదీవెన రాష్ట్రస్థాయి వేడుకల్లో సీఎం పాల్గొంటారని చెప్పారు. ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎండల నేపథ్యంలో తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలని, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, విద్యార్థులు, ఇతరులందరికీ అవసరమైన ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. హెలిప్యాడ్ నుంచి సభావేదిక వరకూ రోడ్ షోలోనూ, సభా వేదిక వద్ద గ్యాలరీలోనూ ప్రజలకు వాటర్ ప్యాకెట్లు, అల్పాహారం వంటివి ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డీఆర్‌ఓ జి.నరసింహులు, జిల్లా గిరిజన, బీసీ, సాంఘిక సంక్షేమ అధికారులు జ్యోతి, రమేష్, సందీప్, డ్వామా పీడీ జీఎస్ రామగోపాల్ పాల్గొన్నారు.

ప్రజాహిత కార్యక్రమాలకు ప్రణాళిక

సీటీఆర్‌ఐ (రాజమహేంద్రవరం): జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యాన ప్రజాహిత కార్యక్రమాలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. రెడ్‌క్రాస్ విభాగం జిల్లా సభ్యులతో తన చాంబర్‌లో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వై.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యాన 2023–24 సంవత్సరం కార్యాచరణపై కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లా రెడ్‌క్రాస్ యూనిట్ ద్వారా అర్హులను గుర్తించి దశల వారీగా మెకనైజ్డ్ మోటార్ సైకిళ్లు పంపిణీ చేయాలన్నారు. ట్రై సైకిళ్లు, కృత్రిమ అవయవాల పంపిణీ కూడా అత్యంత అవసరమన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా శామ్ – మామ్ పిల్లల కోసం జిల్లాలో 'బంగారు కొండ' కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నామన్నారు. గర్భిణుల్లో రక్తహీనత సమస్యను అధిగమించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. టీబీ రోగుల దత్తత, సామాజిక చైతన్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. యువతను రెడ్‌క్రాస్ సేవా కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేయడం, యోగా, నైపుణ్యాభివృద్ధి తరగతుల నిర్వహణకు ఆలోచన చేస్తున్నట్లు మధుసూదన్‌రెడ్డి తెలిపారు.

ప్రశాంతంగా ఏపీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష



డీఎంహెచ్ స్కూలు కేంద్రంలో పరీక్షల తీరును తనిఖీ చేస్తున్న డీఈఓ అబ్రహం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఏపీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ప్రవేశాల కోసం శనివారం రాజమహేంద్రవరంలో పరీక్ష నిర్వహించారు. నగరంలోని ఏడు కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. 1,436 మందికి గాను 1,150 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కన్వీనర్‌గా భూపతిపాలెం కళాశాల ప్రిన్సిపాల్ బి.రవి వ్యవహరించారు. డీఎంహెచ్ స్కూల్‌లో పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం తనిఖీ చేశారు.

మేమే నంబర్ 1

- పాలిసెట్‌లో టాప్ లేపారు
- ఉమ్మడి 'తూర్పు' విద్యార్థులకు ర్యాంకుల పంట
- పలువురికి స్టేట్ ఫస్ట్ ర్యాంకులు

ఉమ్మడి జిల్లాలో పాలిసెట్ ఫలితాలు

కాకినాడ జిల్లా

పరీక్ష రాసిన బాలురు :	5,421
బాలికలు :	3,450
మొత్తం :	8,871
ఉత్తీర్ణులైన బాలురు :	4,461 (82.29 శాతం)
బాలికలు :	3,010 (87.25 శాతం)
మొత్తం :	7,471
మొత్తం ఉత్తీర్ణత శాతం :	84.22

తూర్పు గోదావరి జిల్లా

పరీక్ష రాసిన బాలురు :	3,117
బాలికలు :	1,777
మొత్తం :	4,894
ఉత్తీర్ణులైన బాలురు :	2,653 (85.11 శాతం)
బాలికలు :	1,590 (89.48 శాతం)
మొత్తం :	4,243
మొత్తం ఉత్తీర్ణత శాతం :	86.70

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

పరీక్ష రాసిన బాలురు :	2,857
బాలికలు :	1,809
మొత్తం :	4,666
ఉత్తీర్ణులైన బాలురు :	2,399 (83.97 శాతం)
బాలికలు :	1,591 (87.95 శాతం)
మొత్తం :	3,990
మొత్తం ఉత్తీర్ణత శాతం :	85.51

రాజమహేంద్రవరం రూరల్/బాలాజీచెరువు (కాకినాడ సిటీ)/తొండంగి/మండపేట/చాగల్లు: పాలిసెట్–2023లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విద్యార్థులు టాప్ లేపారు. పది మందికి పైగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు ఈ నెల 10వ తేదీన ఈ పరీక్ష నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లాలో 14, కాకినాడ జిల్లాలో 28, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని 19 కేంద్రాల్లో ఈ పరీక్ష కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ నిర్వహించారు. ఈ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. జూలై 1 నుంచి తరగతులు ప్రారంభిస్తున్న నేపథ్యంలో గత ఏడాది కంటే ఈసారి 20 రోజులు ముందుగానే ఫలితాలు విడుదల చేశారు. ఈ పరీక్షలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడం విశేషం. వారి వివరాలివిగో..



విద్యార్థి: వనపర్తి తేజశ్రీ
ర్యాంకు: 1
స్వస్థలం: స్వరూప్‌నగర్, లాలా చెరువు, రాజమహేంద్రవరం
తండ్రి: మల్లేశ్వరరావు, ఫైనాన్షియల్ అడ్వైజర్
తల్లి: లక్ష్మి, ప్రైవేటు ఉద్యోగి
విద్యార్థి లక్ష్యం: ముంబయి ఐఐటీలో సీటు



విద్యార్థి: కొంజర్ల శంకర్ మాణిక్
ర్యాంకు: 1
స్వస్థలం: శృంగవృక్షం, తొండంగి మండలం, కాకినాడ జిల్లా
తండ్రి: రమణ, ప్రభుత్వ టీచర్
తల్లి: దుర్గాదేవి, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ముంబయి ఐఐటీ, కంప్యూటర్ ఇంజినీర్



విద్యార్థి: దుద్దుపూడి రూపిక
ర్యాంకు: 1
స్వస్థలం: కాతేరు, రాజమహేంద్రవరం రూరల్
తండ్రి: గోవిందు, పేపర్ మిల్లు ఉద్యోగి
తల్లి: పద్మావతి, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ, కంప్యూటర్ ఇంజినీర్



విద్యార్థి: దుర్వి ఆశిష్ సాయి శ్రీకర్
ర్యాంకు: 1
స్వస్థలం: రాజమహేంద్రవరం
తండ్రి: డాక్టర్ శ్యామ్‌కిరణ్, వైద్యుడు
తల్లి: డాక్టర్ పద్మజ, వైద్యురాలు
విద్యార్థి లక్ష్యం: సైంటిస్ట్



విద్యార్థి: ఉర్రింకల జితుకౌముది
ర్యాంకు: 1
స్వస్థలం: రాజమహేంద్రవరం
తండ్రి: సుబ్బారావు, మెకానికల్ ఇంజినీర్
తల్లి: అనురాధ, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ఐఐటీలో సీఎస్‌ఈ సీటు



విద్యార్థి: శీలా గౌతమ్
ర్యాంకు: 1
స్వస్థలం: రాజమహేంద్రవరం
తండ్రి: అమరనాథ్, అకౌంటెంట్
తల్లి: స్వప్న, నర్స్
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ, ఏరోనాటికల్ ఇంజినీర్



విద్యార్థి: పాల గేయశ్రీ సాయి హర్షిత్
ర్యాంకు: 1
స్వస్థలం: కాతేరు, రాజమహేంద్రవరం రూరల్
తండ్రి: రవికుమార్, ఫిలిం డిస్ట్రిబ్యూటర్
తల్లి: రజని, ప్రైవేట్ టీచర్
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ, సైంటిస్టు



గోనెల్ల శ్రీరామ శశాంక్‌ను అభినందిస్తున్న తల్లిదండ్రులు



విద్యార్థి: గ్రంధి గీతిక
ర్యాంకు: 1
స్వస్థలం: మల్లయ్యపేట, కాతేరు, రాజమహేంద్రవరం రూరల్
తండ్రి: గ్రంధి సురేష్, లెక్చరర్
తల్లి: లక్ష్మి, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ, ఐఏఎస్



విద్యార్థి: అగ్గాల కృష్ణసాహిత్
ర్యాంకు: 1
స్వస్థలం: రాజమహేంద్రవరం
తండ్రి: సతీష్‌కుమార్, బిజినెస్
తల్లి: రమ్య, టీచర్
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ, సైంటిస్టు



విద్యార్థి: కప్పల వెంకట రామ వినీష్
ర్యాంకు: 1
స్వస్థలం: కోరుకొండ, తూర్పు గోదావరి జిల్లా
తండ్రి: కృష్ణకుమార్, బిజినెస్
తల్లి: ప్రవీణ లక్ష్మి, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ, కంప్యూటర్ ఇంజినీర్



విద్యార్థి: దొంగ శ్రీవెంకట శ్రవణ్
ర్యాంకు: 1
తండ్రి: త్రిమూర్తులు, ప్రభుత్వ టీచర్
తల్లి: సాయిసుధ, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ఇంజినీర్

విద్యార్థి: గోనెల్ల శ్రీరామ్ శశాంక్
ర్యాంకు: 1
స్వస్థలం: కాకినాడ
తండ్రి: శ్రీధర్‌బాబు, చార్టర్డ్ అకౌంటెంట్
తల్లి: సూర్య సరోజ, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ



విద్యార్థి: కొడవటి మోహిత్ శ్రీరామ్
ర్యాంకు: 1
స్వస్థలం: చాగల్లు, తూర్పు గోదావరి జిల్లా
తండ్రి: సత్యనారాయణ, వ్యవసాయం
తల్లి: నవీన, గృహిణి
విద్యార్థి లక్ష్యం: డాక్టర్



విద్యార్థి: యర్రా లక్ష్మీకీర్తన
ర్యాంకు: 16
స్వస్థలం: వాకలపూడి, కాకినాడ
తండ్రి: ప్రసాద్, ప్రైవేటు ఉద్యోగి
తల్లి: భూలక్ష్మి, గృహిణి
విద్యార్థి లక్ష్యం: ఐఐటీ



కుటుంబ సభ్యులతో కొడవటి మోహిత్ శ్రీరామ్

నిబంధనలకు లోబడితేనే..

బస్సుకు రైట్‌రైట్

- లేకుంటే చర్యలు
- జిల్లాలో 800 పైగా స్కూలు బస్సులు
- త్వరగా ఎఫ్‌సీ పొందాలని రవాణా శాఖ ఆదేశాలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్కూలు బస్సు ల ఫిట్‌నెస్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీనిలో భాగంగా రోడ్డు రవాణా శాఖ (ఆర్‌టీఓ) అధికారులకు ఆ దిశగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులూ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉండాలని, ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తూ ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నారు. గత ఏడాది స్కూలు బస్సులకు ఇచ్చిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ (ఎఫ్‌సీ) గడువు ఈ నెల 14వ తేదీతో ముగిసింది. జిల్లావ్యాప్తంగా 800 పైగా స్కూలు బస్సులున్నాయి. వీటిల్లో నిత్యం వందలాది మంది విద్యార్థులు స్కూళ్లకు, ఇళ్లకు ప్రయాణిస్తున్నా రు. విద్యార్థుల రక్షణ దృష్ట్యా స్కూలు బస్సులు పూర్తి కండిషన్‌లో ఉండాలని, ఇందుకు అనుగుణంగా అన్ని విద్యా సంస్థల యాజమాన్యాలూ నిబంధనలకు అనుగుణంగా గడువు తేదీలోగా ఎఫ్‌సీలు పొందాలని ఆర్‌టీఓ అధికారులు స్పష్టం చేస్తున్నారు. వచ్చే నెల మొదటి వారంలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఈలోగా ప్రతి స్కూలు బస్సుకూ తప్పనిసరిగా ఎఫ్‌సీ పొందాలని చెబుతున్నారు.

ఇవీ స్కూలు బస్సుల నిబంధనలు

- రోడ్డుపై తిరిగే ప్రతి స్కూలు బస్సుకూ ఎఫ్‌సీ తప్పనిసరి.
- వేగ నియంత్రణకు ప్రతి బస్సులోనూ కచ్చితంగా స్పీడ్ గవర్నర్లు ఉండాలి.
- స్కూల్ బస్సుల వేగం గంటకు 60 కిలోమీటర్లు దాటరాదు.
- బస్సు డ్రైవర్‌కు ప్రతి ఆరు నెలలకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించాలి. వారికి కంటి సంబంధిత సమస్యలు లేవని ధ్రువపత్రం ఉండాలి.
- బస్సుకు సంబంధించిన అన్ని లైట్లూ పని చేయాలి.
- వెనుక నుంచి వచ్చే వాహనానికి చీకటిలో కూడా కనిపించే విధంగా బస్సు వెనుక వైపు తప్పనిసరిగా రిఫ్లెక్టర్ టేపు అతికించాలి.
- బస్సుకు అత్యవసర ద్వారం ఉండాలి. అక్కడ 'అత్యవసర ద్వారం' అని స్పష్టంగా కనిపించేలా రాయించాలి.
- మంటలను ఆర్పే పరికరం అమర్చాలి.
- ప్రతి బస్సులోనూ ప్రథమ చికిత్స బాక్సు ఉంచాలి.
- స్కూలు బస్సుకు తప్పనిసరిగా అటెండర్ ఉండాలి.
- ఫిర్యాదుల పుస్తకంలో డ్రైవర్, బస్సు పని తీరు గురించి విద్యార్థులతో రాయించాలి.
- విద్యార్థి తండ్రి తప్పనిసరిగా ఒక రోజు ఆ బస్సులో ప్రయాణించాలి.

త్వరగా పూర్తి చేస్తాం



స్కూలు బస్సులకు గత ఏడాది ఇచ్చిన ఎఫ్‌సీ గడువు ముగిసింది. అన్ని స్కూలు యాజమాన్యాలకూ ఈ విషయం తెలిపాం. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, బస్సుకు ఎఫ్‌సీ తీసుకోవాలి. నిబంధనలు పాటించకుండా రోడ్లపై తిరిగే స్కూలు బస్సులపై చర్యలు చేపడతాం. అన్ని స్కూలు బస్సులకూ త్వరలోనే ఎఫ్‌సీల జారీ పూర్తి చేస్తాం.

– కేఈఎస్ఎంవీ కృష్ణారావు, జిల్లా రవాణా శాఖాధికారి

చకచకా..



కడియం మండలంలో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న గ్రామ సచివాలయం

- గ్రామ సచివాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం
- జిల్లా లక్ష్యం 390 భవనాలు
- ఇప్పటికే 327 పూర్తి
- యుద్ధ ప్రాతిపదికన మిగిలిన పనులు

సాక్షి, రాజమహేంద్రవరం: ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాల అమలులో గ్రామ/వార్డు సచివాలయాలది కీలక భూమిక. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా తీసుకువచ్చిన ముఖ్య వ్యవస్థ ఇది. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా ప్రజల ముంగిటకు చేర్చేందుకు, ప్రభుత్వ సేవలన్నింటినీ ఒకే గొడుకు కిందకు తీసుకువచ్చేందుకు.. గ్రామంలోనే అన్ని రకాల ప్రభుత్వ సేవలనూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సచివాలయ వ్యవస్థకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇంతటి ప్రాధాన్యం సంతరించుకున్న సచివాలయాల్లో ఉద్యోగులు ఆహ్లాదకర వాతావరణంలో విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటి వరకూ అద్దె గృహాల్లో నడుస్తున్న సచివాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తోంది. వీటిల్లో అన్ని రకాల వసతుల కల్పనకూ అడుగులు వేస్తోంది. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా రూ.150 కోట్లతో 390 సచివాలయ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టేలా అధికారులకు దిశా నిర్దేశం చేసింది. ప్రభుత్వ ఆదేశాలతో, జిల్లా అధికారుల పర్యవేక్షణతో ఈ పనులు చకచకా సాగుతున్నాయి.

రూ.150.20 కోట్లతో..

జిల్లా వ్యాప్తంగా 390 సచివాలయ భవనాల నిర్మాణానికి రూ.150.20 కోట్లతో ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. నిధులు సకాలంలో విడుదల చేయడంతో నిర్మాణాల్లో వేగం పుంజుకుంది. ఇప్పటికే 327 సచివాలయాలు అన్ని హంగులతో పూర్తయ్యాయి. వీటిల్లో 152 భవనాలను అన్ని సౌకర్యాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి, సచివాలయాల నిర్వహణకు అప్పగించారు. వీటిలో ఇప్పటికే సచివాలయ సేవలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకూ సచివాలయ భవన నిర్మాణ పనులు 72 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. వీటిపై కలెక్టర్ కె.మాధవీలత ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆయా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

నియోజకవర్గాల వారీగా సచివాలయ భవనాల నిర్మాణ పురోగతి

నియోజకవర్గం	మంజూరైన భవనాలు	నిధుల కేటాయింపు (రూ.కోట్లలో)	పనులు పూర్తయినవి	అప్పగించినవి
రాజానగరం	78	28.85	77	71
గోపాలపురం	59	23.59	58	27
కొవ్వూరు	52	20.25	46	18
అనపర్తి	59	22.20	49	19
నిడదవోలు	60	23.10	41	11
రాజమహేంద్రవరం రూరల్	62	24.20	43	0
జగ్గంపేట (గోకవరం మండలం)	20	8.00	13	6

నిర్మాణాలు వేగవంతం



ప్రభుత్వ ప్రాధాన్యానికి అనుగుణంగా వివిధ ప్రభుత్వ భవన నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నాం. వీటిని త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎలాంటి జాప్యం లేకుండా పనులు చేపట్టేలా పర్యవేక్షణ పెంచాం. రాజానగరం నియోజకవర్గంలో ఒక్కటి మినహా మిగిన లక్ష్యం పూర్తయింది. మిగిలిన ప్రాంతాల్లో సైతం వంద శాతం లక్ష్యాన్ని సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం.

– కె.మాధవీలత, కలెక్టర్



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తూర్పు గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94932 06171 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
అనపర్తి	రూ. 595/-	కొవ్వూరు	రూ. 595/-
రాజానగరం	రూ. 690/-	నిడదవోలు	రూ. 630/-
రాజమండ్రి సిటీ	రూ. 720/-	గోపాలపురం	రూ. 680/-
రాజమండ్రి రూరల్	రూ. 720/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

తెగిపడిన రైల్వే విద్యుత్తు తీగలు

● నిలిచిపోయిన మూడు రైళ్లు



విద్యుత్తు తీగలకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సామర్లకోట: వేట్లపాలెం శివారు గూడపర్తి వద్ద రైల్వేకు చెందిన ఓహెచ్ఈ విద్యుత్తు తీగలు తెగిపోవడంతో సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలో మూడు రైళ్లు నిలిచిపోయాయి. రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ కథనం ప్రకారం.. గూడపర్తి వద్ద తీగలను కలుపుతూ ఉండే క్లిప్‌లు వదిలేయడంతో రైళ్ల విద్యుత్తు లైన్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో విశాఖపట్నం నుంచి విజయవాడ వెళుతున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 4 గంటల నుంచి 5.45 వరకు, భువనేశ్వర్ నుంచి బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ సామర్లకోట స్టేషన్‌లో 4.05 నుంచి 4.55 గంటల వరకూ ఆగిపోయింది. యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 5.15 నుంచి 6 గంటల వరకూ నిలిపివేశారు. రాజమహేంద్రవరం నుంచి సిబ్బంది వచ్చి మరమ్మతులు చేయడంతో రాకపోకలను పునరుద్ధరించారు.

వ్యసనాలకు బానిసై చోరీలు

● పోలీసుల అదుపులో ఐదుగురు నిందితులు
● వీరిలో ఇద్దరు డిగ్రీ విద్యార్థులు



పట్టుకున్న ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

కాకినాడ క్రైం: వ్యసనాలకు బానిసై వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలను ఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. కాకినాడ దుమ్ములపేటకు చెందిన కోమటి నూకరాజు, వంకా ప్రేమ్‌కుమార్ చెడు వ్యసనాలకు బానిసై చోరీలను వృత్తిగా ఎంచుకున్నారు. రోడ్లపై నిలిపి ఉంచే లారీలలోని బ్యాటరీలను దొంగించి వాటిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకునేవారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆ ఇద్దరినీ కాకినాడ పోర్టు ప్రాంతంలో పట్టుకున్నారు. రూ.2.5 లక్షల విలువైన 30 లారీ బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కాకినాడ, రంగంపేట, గొల్లప్రోలు పరిసర ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో కాకినాడ సంజీవ్‌నగర్‌కు చెందిన దమ్ము శివప్రసాద్, ములపర్తి కిశోర్, కాకినాడ కొత్తపేటకు చెందిన గుండారపు శివరామ్ సాయి ఉన్నారు. శివప్రసాద్, ములపర్తి కిశోర్ డిగ్రీ చదువుతున్నారు. శివరామ్ సాయి పెయింటర్‌గా పనిచేస్తున్నాడు. వీరి ముగ్గురూ జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నారు. ఎట్టకేలకు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరించిన క్రైం పార్టీ పోలీసులతో పాటు సంబంధిత పీఎస్‌ల ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

కన్నబాబు పేరిట ఫేక్ ఇన్‌స్టా అకౌంట్

సర్పవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు



ఎమ్మెల్యే కురసాల కన్నబాబు పేరిట క్రియేట్ చేసిన ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్

కాకినాడ రూరల్: పెరుగుతున్న టెక్నాలజీని వాడుకుని కొందరు సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నవారిని టార్గెట్ చేసుకుని వారి పేరిట ఫేక్ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, మెస్సెంజర్ వంటివి క్రియేట్ చేసి.. వాటి ద్వారా చాటింగ్ చేస్తూ సొమ్ము అడుగుతున్నారు. ఆ కోవలోనే కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి కురసాల కన్నబాబు పేరిట సైబర్ నేరగాళ్లు ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేశారు. కన్నబాబు కురసాల పేరిట క్రియేట్ అయిన ఆ ఖాతా ద్వారా కన్నబాబు చాట్ చేస్తున్నట్టు సొమ్ము అడుగుతున్నారు. తన అకౌంట్ లిమిట్ అయిపోయిందని, రూ.9 వేలు పంపాలని, అర్జెంట్ అంటూ చాటింగ్ ద్వారా కోరడాన్ని గుర్తించి కొందరు ఎమ్మెల్యే కన్నబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఆశ్చర్యపోయిన ఆయన వెంటనే తన వ్యక్తిగత సహాయకుడి ద్వారా సర్పవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన పేరిట ఎవరైనా సొమ్ము అడిగితే ఇచ్చి మోసపోవద్దని కన్నబాబు విజ్ఞప్తి చేశారు.

దేశానికి మరిన్ని పతకాలు తేవాలి

సాత్విక్‌ను అభినందించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా



బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, డీఆర్వో సత్తిబాబు

అమలాపురం టౌన్: తన బ్యాడ్మింటన్ క్రీడ ద్వారా అంతర్జాతీయంగా ప్రతిభ చూపుతూ దేశానికి మరిన్ని పతకాలు అందించాలని బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించారు. గత నెల 30న దుబాయ్‌లో జరిగిన ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌లో తన జోడీ చిరాగ్ శెట్టితో కలసి డబుల్స్‌లో సత్తాచాటి భారత దేశానికి బంగారు పతాకాన్ని అందించిన సాత్విక్ సాయిరాజ్‌ను స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ శనివారం ప్రత్యేకంగా సత్కరించారు. సాత్విక్‌తో పాటు అతని తండ్రి విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ కాశీ విశ్వనాథ్‌ను కూడా కలెక్టర్ శుక్లా అభినందించారు. నేటితరం విద్యార్థులు, యువకులకు సాత్విక్ ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. అతను మన జిల్లా వాసి కావడం మనకెంతో గర్వకారణమన్నారు. అనంతరం సాత్విక్‌కు కలెక్టర్ శుక్లా ఒక టోపీని బహుమతిగా అందించారు. అనంతరం సాత్విక్ సాయిరాజ్‌ను రెడ్‌క్రాస్ తరఫున ఘనంగా సత్కరించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పీఎస్ శర్మ, డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యుడు ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్‌లో 'తిరుమల' సువర్ణాధ్యాయం



పాలిసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు

రాజమహేంద్రవరం రూరల్: పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలలో రాజమహేంద్రవరంలోని తిరుమల ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో 11మంది 120/120 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకును సాధించారని ఆ విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 14 మంది 119/120 మార్కులు సాధించారని, టాప్‌ఫిఫ్టీలో 25 ర్యాంకులను, టాప్ హండ్రెడ్‌లో 32 ర్యాంకులను సాధించారని తెలిపారు. పాల గేయ శ్రీసాయిహర్షిత్, అగ్గాల కృష్ణసాహిత్, ఉర్రింకల జితుకౌముది, కప్పల వెంకట రామవినీష్, దుద్దుపూడి రూపిక, శీలాగౌతమ్, కోటిపల్లి యశ్వంత్‌సాత్విక్, దువ్వి ఆశిష్‌సాయిశ్రీకర్, గ్రంధి గీతిక, వనపర్తి తేజశ్రీ, కొంజర్ల శంకర్‌మాణిక్‌లు రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులను, కె.అభినవ్, పి.శరత్‌సంతోష్, కేవీఆర్‌ఎం.ఫణీంద్ర, కేఎస్ పాల్‌రెడ్డిలు రాష్ట్రస్థాయి 16వ ర్యాంకులను, కె.సాయిసృజన, ఎల్.దర్శన్, సీహెచ్ సాయి కేశవ్‌రామ్, టీబీ రుత్విక్‌రాజు, ఎల్.అభిషేక్, కె.యశ్వంత్‌రాజులు రాష్ట్రస్థాయి 25వ ర్యాంకులను, టి.సాహిత్, ఎస్ఎస్ఎస్ చంద్రహనుమాన్, కె.ప్రజీత్, డీకే రామ్.కిరీటీ రాష్ట్రస్థాయి 37వ ర్యాంకులను సాధించారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులను నున్న తిరుమలరావు, డైరెక్టర్ సరోజినిదేవి, అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరిలు అభినందించారు.

'ఆదిత్య'కు అత్యుత్తమ ర్యాంకులు



ర్యాంకులు సాధించిన విద్యార్థుల బృందంతో చైర్మన్ శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఏపీ పాలిసెట్-23 ఫలితాల్లో ఆదిత్య విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది మెరుగైన ర్యాంకులతో పాటు రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు సాధించారన్నారు. గోనెల్ల శ్రీరామశశాంక్ 120కి 120 మార్కులు సాధించి ప్రథమ ర్యాంక్‌తో సత్తా చాటాడన్నారు. యర్రా లక్ష్మీకీర్తన 119 మార్కులతో 16వ ర్యాంక్, అందె శివకార్తీక్ 119 మార్కులతో 16వ ర్యాంక్, కంచర్ల సాయి శ్రీహిత్ 119 మార్కులతో 25వ ర్యాంక్, కొవ్వూరి ప్రసన్నకుమార్ 119 మార్కులతో 25వ ర్యాంక్, గొల్లపల్లి లోషిణి 119 మార్కులతో 37వ ర్యాంక్, కాకి అనన్య 119 మార్కులతో 37వ ర్యాంక్, తంగెళ్ల సాత్విక్ 119 మార్కులతో 37వ ర్యాంక్, ఎస్.లోహిత్‌కిరణ్ 118 మార్కులతో 51వ ర్యాంక్ సాధించారని తెలిపారు. వీరితో పాటు 100లోపు 16 ర్యాంకులు, 500లోపు 77 ర్యాంకులు, వెయ్యి లోపు 184 ర్యాంకులు పొందారన్నారు. స్థానిక శ్రీనగర్ ఆదిత్య అకాడమీలో విద్యార్థులను చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ శృతిరెడ్డి, రాఘవరెడ్డి, ప్రిన్సిపాల్ మొయినా, టి.రమేష్ అభినందించారు.

శశి వేలివెన్ను విద్యార్థుల ప్రభంజనం



వేలివెన్ను శశి క్యాంపస్‌లో విద్యార్థులతో చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్

ఉండ్రాజవరం: పాలిసెట్-2023 ఫలితాల్లో శశి వేలివెన్ను విద్యా సంస్థకు చెందిన ముగ్గురు విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారని ఆ విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ శనివారం తెలిపారు. డీఎస్‌వీ శర్వన్, కె.ప్రకాష్, కె.మోహిత్ శ్రీరామ్ స్టేట్ 1వ ర్యాంకు, జి.అనూప్‌రాజ్, ఎల్.శ్రీకర్ కశ్యప్ 16వ ర్యాంకు, కేసీహెచ్ఎస్ సత్యదేవ్ 25వ ర్యాంకు, పీవైఎస్ సాయి సుందర్‌రెడ్డి, ఆర్.శ్రీరామాంజనేయులు, సీహెచ్ నాగసాహితి 37వ ర్యాంకు, ఎన్.నవ్యదేవిక 71వ ర్యాంకు, ఎస్.సందీప్ 87వ ర్యాంకు, ఎ.ప్రశాంత్ 98వ ర్యాంకు సాధించారన్నారు. 12వ సారి స్టేట్ ఫస్ట్ రావడం తమ విద్యాసంస్థకు గర్వకారణమని ఆయన తెలిపారు. ముగ్గురికి స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో పాటు 50లోపు 9 మంది, 100లోపు 12 మంది ర్యాంకులు పొందారన్నారు. అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ అభినందించారు.

'జయరామ్' బాధితుడి ఆత్మహత్య

కడియం: స్థానిక జయరామ్ ఎలక్ట్రికల్స్ అధినేత గుబ్బల జయరామ్‌కు అప్పు ఇచ్చి ఆ మొత్తం తిరిగిరాక అతని సొంత పెదనాన్న గుబ్బల సత్యనారాయణ (73) ఆత్మహత్యకు పాల్పడ్డారు. కడియం పోలీసుల కథనం ప్రకారం.. జయరామ్ పెద నాన్న, మాధవరాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని గబ్బలవారిపాలేనికి చెందిన సత్యనారాయణ రూ.పది లక్షలు అప్పుగా ఇచ్చాడు. పలుమార్లు జయరామ్‌ను అడగ్గా రూ.నాలుగు లక్షలను తిరిగి ఇచ్చాడు. మిగిలిన రూ.ఆరు లక్షలకు సమాధానం చెప్పలేదు. ఇటీవలే జయరామ్ బాధితులు పోలీసులను ఆశ్రయించారు. అప్పట్నుంచి అతను పరారీలో ఉన్నాడు. అయితే తనకు రావాల్సిన డబ్బుల నిమిత్తం జయరామ్ కుటుంబ సభ్యులు, అతడి వ్యాపార భాగస్వామిని అడిగినప్పటికీ ఎవరూ సమాధానం చెప్పకపోవడంతో మనస్తాపం చెందిన సత్యనారాయణ కడియంలోని జయరామ్ ఎలక్ట్రిక్స్ షాపు ఎదురుగా శనివారం పురుగు మందు తాగాడు. స్థానికులు అతడిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడకు తీసుకువెళ్లగా, చికిత్స పొందుతూ సత్యనారాయణ కన్నుమూశాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

టెండరు ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మరియు చింతూరు డివిజన్లోగల ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలకు టెండరు ప్రక్రియ ద్వారా కూరగాయలు, పండ్లు, పాలు, చికెన్ మరియు గుడ్లు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలకు టెండరు వేయు వారు గురుకులం సెల్, ఐటిడిఎ, రంపచోడవరం వారి నుండి ఒక్కొక్క టెండరుకు రూ.500/- నగదు చెల్లించి టెండరు షెడ్యూలును తేది. 22.05.2023 నుండి 25.05.2023 సాయంత్రము 4.00 గంటల వరకు పొందవచ్చును. పూర్తిచేసిన టెండరు షెడ్యూల్సు ది.25.05.2023 తేది సాయంత్రము 5.00 గంటలలోపు గురుకుల పాఠశాలలు మరియు కళాశాలలకు టెండర్లు వేయువారు గురుకులం సెల్, ఐటిడిఎ, రంపచోడవరంవారి కార్యాలయము నందు ఉంచబడిన టెండరు బాక్సులలో వేయవలెను. 26.05.2023 ఉదయం 10.00 గంటలకు టెండరుదారుల సమక్షములో వేలువేసిన టెండర్లు ఐటిడిఎ, రంపచోడవరంవారి కార్యాలయమునందు తెరవబడును. పూర్తి వివరములకు గురుకులం సెల్, ఐటిడిఎ, రంపచోడవరం వారి కార్యాలయములో సంప్రదించవలెను.

పథక నిర్వహణాధికారి,
ఐటిడిఎ, రంపచోడవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా

టెండరు ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లా, ఐ.టి.డి.ఎ., రంపచోడవరం మరియు చింతూరు పరిధిలో గల ఆశ్రమ పాఠశాలలకు మరియు వసతి గృహములకు టెండరు ప్రక్రియ ద్వారా కూరగాయలు, పండ్లు, పాలు, చికెన్ మరియు గుడ్లు సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి. ఆశ్రమ పాఠశాలలకు టెండరు వేయువారు ఉప సంచాలకులు (గి.సం), ఐ.టి.డి.ఎ., రంపచోడవరం వారి కార్యాలయము నుండి ఒక్కొక్క టెండరునకు రూ.500/- నగదు చెల్లించి టెండరు షెడ్యూలును తేది:22.05.2023 నుండి 26.05.2023 సాయంత్రము 5.00 గంటల వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు షెడ్యూల్సు ది:27.05.2023 తేది ఉదయము 11.00 గంటలలోపు ఉప సంచాలకులు(గి.సం), ఐ.టి.డి.ఎ., రంపచోడవరం వారి కార్యాలయము నందు ఉంచబడిన టెండరు బాక్సులలో వేయవలెను. అదే రోజు తేది: 27.05.2023 ఉదయం 11.00 గంటలకు టెండరు దారుల సమక్షములో సీల్డు వేసిన టెండర్లు తెరవబడును. పూర్తి వివరములకు ఉప సంచాలకులు (గి.సం), ఐ.టి.డి.ఎ., రంపచోడవరం వారి కార్యాలయములో సంప్రదించవలెను.

పథక నిర్వహణాధికారి
ఐ.టి.డి.ఎ., రంపచోడవరం, అల్లూరి సీతారామ రాజు జిల్లా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ Veda Educational Consultancy For all UG/PG/Ph.D Admissions, Certificates, Transcripts in Central / State / Deemed Universities & Colleges. ✆ : 93475 62708 [R-1774]

ఉచిత విద్య

■ శ్రేష్ఠ ఉచిత విద్య ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్: మన SC విద్యార్థులకై అన్ని సబ్జెక్ట్‌తో పాటు, 2022 పరీక్ష మోడల్ పేపర్ ఉన్న మెటీరియల్స్ కోసం సంప్ర॥ 96665 33737, 6305718267. [A-2491]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLiSc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 81799 52043, 98495 82043 [V- 1894]

Real Estate

REAL ESTATE

■ రాజమండ్రి పరిసర ప్రాంతాలలోస్థలాలు, ఇల్లు, ఫ్లాట్స్ తక్కువ ధరలో. Housing Loan సదుపాయం కలదు. Cont: 83418 54747, 96663 79497 [R-1199354]

FOR SALE

■ పౌల్ట్రీ అమ్మకమునకు కలదు సీతానగరం జగ్గంపేట మండలం పౌల్ట్రీ సైటు య"7.41 సెంట్లు, కోళ్ళఫారం 6 షెడ్లు 50 వేలు కోళ్ళ కెపాసిటీ గల పౌల్ట్రీ అమ్మకమునకు కలదు. ✆ : 99083 46665, 98491 36777 [R-1801]

GODOWN FOR SALE

■ కాకినాడ, వాకలపూడి సినిమాహాలు దగ్గరలో 30 సెంట్లు సుమారు (1450 చ॥గ॥లు) స్థలం లో 8,000 చ॥అ॥ కాంక్రీటు ఫ్లోరింగ్‌తో గొడౌన్ మొత్తం (లేదా) విడిగా అమ్మకం. 2000 చ॥అ॥లు x 4 భాగాలుగా ఒక్కొక్క భాగం 360 చ॥గ॥/2000 చ॥అ॥ సుమారు అద్దె 40,000/- రెంట్ నెలకు వస్తుంది. ✆ : 99493 43008 [R-36]

రొయ్యల చెరువు అమ్మకం

■ తుని దగ్గర 9 ఎకరాల రొయ్యల చెరువులు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 83090 70869 [P- 1233076]



FLAT FOR SALE

■ రాజమండ్రి జి.ఎస్.రోడ్డు AKC కాలేజ్ రోడ్‌లో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కొత్త అపార్ట్‌మెంట్‌లో 3000 Sft, E/F, 4 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. సంప్ర : 98482 72317 [V-1853]

■ కాకినాడ సూర్యనారాయణ పురము లో బుర్రావారి వీధిలో 2 బెడ్ /సింగిల్ బెడ్ రూమ్స్ టేర్రస్ పోర్షన్ 1బెడ్ పోర్షన్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు.సంప్ర, 9948289038 . [C-1161221]

■ రాజమండ్రి సిటిలో 2BHK అపార్టుమెంట్లో 54 గల ఫ్లాట్ 30% డిస్కౌంట్‌తో అమ్మకానికీ కలదు. సంప్రదించండి: 7013352810. [C-784743]

■ 2 & 3 BHK Luxury Flats with quality construction with all facilities at reasonable price in Katari Residency, Back side of TTD Function Hall, Pindiproluvari Street, Balajicheruvu Centre, kakinada. ✆ : 98480 47799 [R-35]

■ Flats For Sale. RERA Approved East & West Facings 3 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్, అయ్యప్పస్వామి గుడికి దగ్గరలో తూరంగి, కాకినాడ. కార్ పార్కింగ్, కబోర్డ్స్ మొ॥లగు అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలవు. ఫోన్ : 92474 61155, 84990 95062 [V- 1898]

HOUSE FOR SALE

■ కాకినాడ, రామారావుపేట సుబ్బయ్య హోటల్ ఎదురు వీధిలో 250 చ॥గ॥లలో 15 గదులతో గల ఈస్ట్ ఫేసింగ్ ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. ✆: 96404 13688 [R-47]

LAND FOR SALE

■ కాకినాడ సిటి,న్యూ హైవే to అమలాపురం చీడిగ గ్రామం నందు East Facing గల 1/2 Acre Land అమ్మకమునకు కలదు. సంప్ర: 9989605600 [G-785830]

SITE FOR SALE

■ ఖాళీ సైటు అమ్మకమునకు కలదు. కట్టమూరు జగ్గంపేట రోడ్, జె.తిమ్మాపురం పెద్దాపురం (M), స్థలం ఎకరం 11.81 సెంట్లు అమ్మకమునకు కలదు. ✆ : 99083 46665, 98491 36777 [R-1802]

■ రాజమండ్రి - కాతేరు వేద పాఠశాల రోడ్డులో 82 1/2 గజాలలో బేసిమెంట్ వేసిన N/E కార్నర్ ఈశాన్యం పెరిగిన స్థలం అమ్మబడును. ✆ : 99661 41189 [R-1199355]

■ పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం పట్టణంలో రాయపేట నందు సుమారు 900 చ॥గ॥ల పాత ఇంటితో ఉన్న 60 అడుగుల సిమెంట్ రోడ్, నార్త్ వెస్ట్ కార్నర్ స్థలం అపార్ట్‌మెంట్స్‌కు, నర్సింగ్‌హోమ్, కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనువైనది అమ్మకం. ✆ : 81215 94956 [R-1154791]

■ దివాన్ చెరువు అంబికా ఎన్‌క్లేవ్‌నందు M.F. Convenction Hall ఎదురుగా 40 అడుగుల రోడ్‌కి చేర్చి నార్త్ ఈస్ట్ కార్నర్ సైట్ అమ్మబడును. కొలతలు 83'X 55' (507 చ॥గ॥) Sq yard Rs. 20,000/- Contact : 94401 76274 [R-1199356]

LEASE

■ Fully Furnished Restaurant (2000 Sq.Feet) for Lease with wide parking ARUNA PALACE (Service Apartments) (Function Hall) Opp. Mahakaleswara Temple, ISKON Road, Rajamahendravaram. ✆ : 98491 23555 [R-5803]

PLOT FOR SALE

■ రాజమండ్రి బెస్ట్ ప్రైస్ దగ్గరలో, ఇంటర్నేషనల్ స్కూల్, కాలేజీలకు చేరువలో కవలగొయ్యి నందు DTCP అప్రూవల్ లే అవుట్ నందు 325చ॥గ॥ స్థలం అమ్మకం. 9966410886 [G-7033]

■ రాజమండ్రి దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. Contact: 8885559808, 8885499099. P [C-784724]

■ కాకినాడ మధురానగర్ గోకులం దగ్గరలో 180 E నడకుదురు పెట్రోల్ బంకు ఎదురు రోడ్డులో DTCP లేఔట్ 205 W చిడిగ గుడాలసత్రం 123 N సైట్స్ అమ్మబడును. 9848532848. [C-784798]

■ రాజమండ్రి నియర్ తిలక్ రోడ్ ప్రశాంతి ఎస్టేట్ 529 Sq.yards (50x95) సౌత్ ఫేసింగ్ DTCP లేఔట్ అమ్మకానికీ కలదు. సంప్ర: 9493632727. [C-784748]

■ విశాఖపట్నం - భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానిస్తూ నూతనంగా నిర్మితం కాబోతున్న ఆరు వరుసల జాతీయ రహదారిని ఆనుకుని ప్రభుత్వ అన్ని అనుమతులతో లే అవుట్లలోని ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించగలరు. ✆ : +91 97031 87921 [R-1154778]

■ రాజమండ్రి-కాకినాడ ADB రోడ్‌లో ప్రగతి, ఆదిత్య, ఇంజనీరింగ్స్ కాలేజ్ దగ్గరలో సుకృతి DTCP లే అవుట్‌లో ప్లాట్ నెం.61/244 చ॥గ॥లు East Face, ప్లాట్ నెం.156/244 చ॥గ॥లు, East Face, ప్లాట్ నెం. 301/467 చ॥గ॥లు, South East Face, ప్లాట్ నెం.525/ 340 చ॥గ॥లు, East Face, ప్లాట్ నెం.526/341 చ॥గ॥లు, East Face, ప్లాట్స్ అమ్మకమునకు కలదు. ఫోన్ : 98664 33643 [V- 1900]

TO-LET

■ రాజమండ్రి తాడితోట వద్ద E/F (30x45) 1500 Sft. - 1st Floor, & 1500 Sft. 2nd Floor బిల్డింగ్ బ్యాంక్స్, ఆఫీస్, షోరూమ్స్‌కు అద్దెకు కలదు. ✆ : 95736 79477, 99895 66967 [R-5808]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-5870]

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్ 9310515624, 8800496710 [DA-36266]

MARRIAGE BUREAU

■ క్రిస్టియన్ మేరేజ్ లైన్స్ 1st, 2nd సంబంధాలు చూడబడును. గవర్నమెంట్, ప్రైవేట్, డాక్టర్స్, ఇంజనీర్స్, సాఫ్ట్‌వేర్, వధు, వరులకు సంబంధాలు చూడబడును. ✆ : 96769 82230 [R-1154790]

Wanted

■ ఇంటిలోనే ఉంటూ పనిచేసే ఆడ మనిషి కావలెను. ఫోన్ : 9346577337 [HA-1754]

■ ఇంటర్ ఎనీ గ్రూప్ పాసైన వారికి 100% ఉద్యోగ అవకాశాలు గల జనరల్ నర్సింగ్ (GNM) కోర్సులో చేరి వెను వెంటనే ఉద్యోగం పొందండి. కాకినాడ. ✆ : 98488 51528, 63054 71254 [R-48]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: రూ.10,000 నుండి రూ.12,000 వరకు.Cont శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. [R-24]

■ అమలాపురంలో ప్రముఖ సంస్థలో కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన లోకల్ M/F అభ్యర్థులు కావలెను. ✆ : 85008 06344 [R-1180813]

■ Wanted Teachers to teach Hindi, English, Biology teachers for High School. Marshall High School, Madhavapatnam. ✆ : 91824 07678, 99637 43032 [R-32]

■ హైద్రాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో ఇంట్లో 70 సం॥ల ఆడమనిషికి వంటపని, ఇంటిపని & తోడుగా ఉండటానికి ఆడమని మనిషి కావలెను సంప్ర: 88768 76876 [HA-2765]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. ఫోన్ : 9966568882, 9963489661. [HA-198]

■ లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640400073 [HA-181]

■ రాజమండ్రి A.V అప్పారావు రోడ్ నందు గల ప్రముఖ ప్రీస్కూల్ లో పనిచేయుటకు డే- వాచ్‌మెన్ మరియు ఆయాలు కావలెను. జీతం:రూ.10,000 మరియు రూ. 7,000 సంప్ర॥ 85238 30950. [C-784736]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్స్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221302]

■ తాడేపల్లిగూడెం,పెదతాడేపల్లి వెళ్ళే దారిలో రెస్టారెంట్ /ధాబా పెట్టుకొనుటకు కన్‌స్ట్రక్షన్ చేసిన బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును. జాడోర్ సిట్టింగ్ స్పేస్ కలదు. ట్రినిటీ హాస్పిటల్ దగ్గర, సంప్ర: 90591 99929 [P-865]

■ కాకినాడ JNTUK వద్ద ప్రముఖ బాయ్స్ హాస్టల్‌లో అక్కడే ఉండి పనిచేయుటకు వంటమేస్త్రీలు, గదులు, గిన్నెలు శుభ్రంచేసేందుకు హెల్పర్స్ కావలెను. వసతి+భో+మంచి జీతం ✆ : 63046 99098, 70753 07905 [R-1803]

■ Wanted Female Tele Callers. Salary upto: 10000/-. Qualification Any Degre, Age: 25 to 45. Job Location: Rajahmundry. Contact: 92487 33370 [G-4263]

■ ప్రముఖ కంపెనీకి డ్రైవర్స్ కుక్, బౌన్సర్స్, Sr. & Jr. అకౌంటెంట్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ కావలెను. Cont :88856 71190 63035 92174 [R-4634]

■ Work From Home with Smart Phone. Age : 18 yrs Above (M/F). Qlf : Inter & Above, Income : 10,000/- to 20,000/-. Ph : 81434 34315 [V- 2829]

■ వైజాగ్‌లో మా స్వచ్ఛంద సేవ సంస్థలో వాలంటీర్స్‌గా పనిచేయుటకు పర్మినెంట్ స్టాఫ్ కావలెను. Q : 10th, జీతం : 12 వేల + రూం + భోజనం (ఆడ / మగ) ఎటువంటి ఫీజులేదు. చదువులేని వారికి అవకాశం. ఫోన్ : 99482 86429 [V- 6621]

■ ప్రముఖ ఆక్వా కంపెనిలో పనిచేయుటకు అనుభవము ఉన్న మార్కెటింగ్ & టెక్నికల్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం+DA సంప్ర: 9347517397 [P-864]

■ Wanted Qualified English Speaking Math, Teacher, 15000 Per Month. A.Y. English Medium School, Kambotlapalem, W.G.dt. AndhraPradesh. Ph.9347658390.send resume to: ftwm_1999@yahoo.com [P- 861]

■ Wanted civil engineers 6-7 years experience in industrial projects call for interview 90002 99555 from 10.00 am to 2.00 pm or sent resume through email to sreworks.kadiyam@gmail.com [R-5871]

■ డిగ్రీ లేదా ఇంటర్ చదివి కంప్యూటర్ బేసిక్స్ తెలిసి రాజమండ్రి పరిధిలోగల 20 సం॥ అబ్బాయి కావలెను. జీతం నెలకు 9. 5K to 10K. Cont: కళ్యాణి ఇంజనీరింగ్, తాడితోట, రాజమండ్రి. ✆ : 98660 63232 [R-1199352]

■ Wanted Teachers I to X (E.M) LKG to 5th: Mother Teacher & 6th to 10th : English, Social, Hindi. To Work at V.J.H.School, Nadakuduru. Cont: 98485 32277. [R-33]

■ మా సంస్థ ద్వారా అన్నవరం పేటలో గల లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ సూపర్‌వైజర్లు వెంటనే కావలెను. PF కలదు. ఆకర్షణీయమైన జీతం. అర్హతగలవారు క్రింది నెంబరుకు. సంప్ర: 9441252041 [P-1214565]

■ నిడదవోలు, శంకరాపురం, (గ్రామం), యర్నగూడెం రోడ్, హృదయాలయం ఉచిత మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో పిల్లలు సంరక్షణకు ఆయాలు స్త్రీ-2 జీతం:15000/- మగ-1, అసిస్టెంట్ టీచర్/వార్డెన్ (స్త్రీ) -2, జీతం: 12000/- డ్రైవర్ జీతం 14000/-, సంప్ర: 63817 04979, 94409 42148 [P-322]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786345]

■ భారత జాతీయ ప్రభుత్వ సంస్థ (IIHR) రూపొందించిన అత్యంత నిత్యావసరమైన హెల్త్ ప్రొడక్ట్‌ను మీ సిటీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను. ఆకర్షణీయమైన ఆదాయం కలదు(60000/-) సంప్ర॥ 9381273113, 8179714596 [G-785817]

■ Ariel & Tide Company నందు పని చేయుటకు అనపర్తి, గోకవరం, కొత్తపేట మరియు రాజోలులో బ్రాంచ్ హెడ్, గోడౌన్ సూపర్‌వైజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డెలివరీ బాయ్స్ కావలెను. రాజమండ్రిలో డెలివరి బాయ్స్ కావలెను ✆ 77996 12340, 91603 12347 [B-210]

■ రాజమండ్రి J.N.Road నందు గల ప్రముఖ వ్యవసాయ కంపెనీలో పనిచేయుటకు Tally తెలిసిన Accountant, Excel, MS Word తెలిసి English బాగా మాట్లాడగలిగివారు. మరియు కార్ డ్రైవరు కావలెను. వెంటనే సంప్రదించండి. Orgatek Chilli Farms LLP, Rajahmundry. ✆ : 79953 55588, 99123 55588 [R-5868]

■ Below are posts required for our esteemed organization for Males/Females. 1)supervisors with 2+years of experience in Shrimp/Fisheries. 2) Export executive with 2+years of rexperience in Shrimp / Fisheries export and documentation work. 3) Pricing and costing calculating expert in Shrimp/Fisheries production activities. Interested candidates forward your CV (only on Whats app no 77804 77103) [R-15523]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-

అదనపు లైనుకు రూ. : 90/-

GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205

కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,

తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,

అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,

మండపేట: సెల్: 99516 02941, 08855-233559,

రామచంద్రపురం: సెల్: 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010

సాక్షి ఫ్యామిలీ
రాజమహేంద్రవరం
ఆదివారం ॥ 21-5-2023

వైరల్

సూర్యుడికి పంచ్
వీళ్లకి పోలీసుల పంచ్




సూర్యుడు, జనం 'యూ హౌమచ్ అంటే యూ హౌమచ్' అనుకుంటున్నారు. 'అంతు చూస్తా' అని ఎండలాయన అంటుంటే 'మగ్గు తీస్తా' అని సామాన్యుడు కౌంటర్ వేస్తున్నాడు. ఈసారి ఎన్నడూ లేనంతగా వేడి ఉండటంతో జనం బయటకు బయలుదేరుతూ బకెట్ నీళ్లు, మగ్గు తీసుకెళుతున్నారు. మధ్య దారిలో మగ్గుడు నీళ్లు కుమ్మరించుకుని సూర్యుడికి పంచ్ ఇస్తున్నారు. అయితే ఇలా చేసే వారికి పోలీసులు వేసే పంచ్ వెరైటీగా ఉందనుకోండి. ఈ వైరల్ విశేషాలు...

మనకు ఎండలు, ఉష్ణం ఎక్కువ కనుకనే 'చల్లగా బతుకు' అనే ఆశీర్వాదం పుట్టింది. కాని వేసవిలో ఎంత కాకలు తీరిన వారైనా– ఏసిలు, కూలర్లు పెట్టుకున్నా– ఇష్షో బుష్షో అంటూ ఉబ్బరింతతో తబ్బిబ్బరింత అవడం సర్వసాధారణం అయింది. ఏ ఏడుకాయేడు ఎండలు పెరగడమే తప్ప కూల్ అయ్యే సూచనలు కనిపించడం లేదు. ఈ సంవత్సరమైతే ఉడుకు పీక్ మీద ఉంది. కాని బయటకు వెళ్లక తప్పదు. పనులు చేసుకోక తప్పదు. ఈ ఎండ దెబ్బకు కొందరైతే తిక్క వేషాలు కూడా వేస్తున్నారు. తమిళనాడులోని తంజావూరులో అరుణాచలం అనే కుర్రాడు స్కూటర్ ముందు నీళ్ల బకెట్ పెట్టుకొని ఒక చేత్తో నడుపుతూ మరో చేత్తో మగ్గుతో నీళ్లు కుమ్మరించుకుని వైరల్ అయ్యాడు. ఆరాటంలో నీళ్లు కుమ్మరించుకోవడం అతనికి సరదాగానే ఉన్నా పోలీసులు మాత్రం 'అలా చేయకూడదు నాన్నా' అని ముద్దు చేశారు. వారు ముద్దు చేస్తే ఎలా ఉంటుందో తెలుసుగా? 2000 ఫైన్ పడుద్ది. నీళ్లు కుమ్మరించుకున్నందుకు అరుణాచలం, ఆ వీడియో తీసినందుకు అతని స్నేహితుడు ప్రసన్న చెరో వెయ్యి వేసుకుని లాఠీ సెగ తగలకుండా బయటపడ్డారు.

థానేలో జంట... ఇటు అరుణాచలం ఫీట్ వార్తల్లో ఉండగానే అటు ముంబై సమీపంలోని థానేలో ఆదర్శ్ శుక్లా అనే యూ ట్యూబర్‌కు కూడా ఎండ వల్ల మైండ్ బెసికింది. ఒక నీళ్ల బకెట్టును, స్నేహితురాలిని స్కూటర్ మీద కూచోబెట్టుకుని చౌరాస్తాకు చేరుకుని ఆమె చేత మగ్గుల కొద్దీ నీళ్లు కమ్మరించుకున్నాడు. జనానికి కాలక్షేపం, తనకు నాలుగు సబ్‌స్క్రిప్షన్లు అనుకున్నాడేమో కాని పోలీసులు వెంటనే స్పందించి 'తగిన చర్య తీసుకొనబడును' అని సందేశం పంపారు. దాంతో బేర్‌మన్న యూ ట్యూబర్ 'సారీ... హెల్మెట్ లేకుండా ప్రయాణించడం తప్పే. ఫైన్ కడతా' అని వీడియో రిలీజ్ చేశాడు. కాని ట్రాఫిక్‌లో తనకు, ఎదుటివారికి ప్రాణాంతకం కాగల ఫీట్ చేసినందుకు కదా పోలీసులు ఫైన్ వేస్తారు. అది మర్చిపోయాడు.

ఎండలకు వీలైనంత చల్లగా ఉండండి. ఇలాంటి క్రేజీ ఐడియాల జోలికి పోకండి.

ఇట్లుంటరన్నమాట!


కత్రినా
దీపికా పదుకోన్


ఆలియా భట్


అనుష్కా శర్మ

మనం చిన్నప్పుడు ఎలా ఉన్నామో చూడడానికి ఫొటో ఆల్బమ్‌లు ఉన్నాయి. మరి వయసు పైబడిన తరువాత ఎలా ఉంటామో చూడడానికి ఏమీలేవు.

'ఎందుకు లేవు' అంటూ రంగంలోకి దిగాడు ఏఐ ఆర్టిస్ట్ షాహిద్. 'మిడ్‌జర్నీ' సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి బాలీవుడ్ అందాల కథానాయికలు దీపిక పదుకోణ్, కత్రినా కైఫ్, ఐశ్వర్య రాయ్, అనుష్క శర్మ.. .మొదలైన వారిని బామ్మలుగా మార్చేశాడు. 'వావ్ రే వావ్' అంటూ ఈ ఫొటోలు నెట్‌లో బాగా వైరల్ అయ్యాయి.

ఈ ఫొటోలను చూసి కొందరు తత్వంలోకి దిగి ఇలా అన్నారు...
'భౌతిక అందం అశాశ్వతం. అంతఃసౌందర్యమే శాశ్వతం'

మోగింది వీణ... నెటిజనుల గుండెలలోనా!



పాటలలో వీణ పాటల తీయదనం వేరయా! మన తెలుగులోనైతే 'లీలా కృష్ణా నీ లీలలు' 'ఈ వీణపైన పలికిన రాగం... నాలో విరిసిన అనురాగం' లాంటి ఎన్నో పాటలు గుర్తు వస్తాయి. హిందీలోనైతే 'మేరీ వీణ తుమ్ బిన్ రోయే' (దేఖ్ కబిర రోయా–1957)లాంటివి ఎన్నో గుర్తు వస్తాయి.

ఇక అసలు విషయానికి వస్తే... వరుణ్ ధావన్, కృతి సనన్ జంటగా నటించిన హిందీ సినిమా 'బేడియా' లోని 'అప్నా బనా లే పియా' సూపర్ డూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. సచిన్–జిగర్ ద్వయం కంపోజ్ చేసిన ఈ పాటను కుశాల అనే మెడిసిన్ స్టూడెంట్ వీణపై అద్భుతంగా ప్లే చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వేలాది లైకులను సొంతం చేసుకుంది. ఈ వీడియో నేపథ్యంలో నెటిజనులు భారతీయ సినిమాలలోని ప్రసిద్ధ వీణ పాటలను గుర్తు తెచ్చుకున్నారు. రాగాల గురించి వివరంగా మాట్లాడుకున్నారు. కొందరు మాత్రం 'మన సినిమాలో వీణ పాటలు బొత్తిగా కరువయ్యాయి' అంటూ కడు విచారం వ్యక్తం చేశారు.

హే... డియో డియో డోలే... అమ్మాయబ్బాయే!

బాలా దర్శకత్వం వహించిన తమిళ సినిమా అవన్ ఇవన్(తెలుగులో వాడు వీడు)లో యువన్ శంకర్ రాజా స్వరపరిచిన ఆఫ్‌బీట్ సాంగ్ 'హే...డియో డియో డోలే' పాట వినిస్తే పాదాలు 'కమాన్ డ్యాన్స్' అంటాయి.

తిరుచిరాపల్లి(తమిళనాడు) కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్యక్రమాలలో కెల్లా హైలెట్‌గా నిలిచింది ముగ్గురు పిల్లల డ్యాన్స్. జడలో మల్లెలు తురుముకొని, సంప్రదాయ చీరెలు ధరించి 'హే...డియో డియో డోలే' పాటకు ముగ్గురు పిల్లలు చేసిన డ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

'ఈ బాలికలు నృత్యం ఎంత చక్కగా చేశారో' అని ఆ వీడియోను చూసి ప్రశంసించిన వారు నాలుక కరుచు కోవడానికి అట్టే టైమ్ పట్టలేదు.

నిజానికి వారు బాలికలు కాదు బాలురు!



వారేవా... వంటల రోబో!



వంట చేయడం కొందరికి ఎంతో హాయి. కొందరికి మాత్రం అయ్ బాబోయ్! ఇలాంటి వారి కోసం వచ్చిందే వంటలు వండే రోబో! నటి, బ్లాగర్ షెహనాజ్ ట్రెజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఏఐ–పవర్డ్ నోష్ రోబోట్ వీడియో వైరల్ అయింది. రోబోట్‌కు షెహనాజ్ ఆర్డర్ ఇవ్వగానే చకచకమని పెస్టో పనీర్ చేసి పెట్టింది. ఈ రోబోట్‌లో ఇన్‌గ్రేడియెంట్స్ యాడ్ చేయడానికి స్లాట్స్ ఉంటాయి.

'ఏఐ రోబోట్స్ ఇప్పుడు ఇండియన్ కిచెన్‌లలోకి వచ్చేశాయి' అని ప్రకటించింది షెహనాజ్.

'ఈ రోబోట్ చేసే వంట అమ్మ చేసే వంట కంటే బాగుంటుంది' అనే మాటపై మాత్రం చాలామంది భగ్గుమన్నారు. 'అవసరమే ఆవిష్కరణకు తల్లిలాంటిది' అంటారు. ఒక యువకుడు తన ఊరికి దూరంగా వృత్తిరీత్యా బెంగళూరులో ఉన్నప్పుడు అమ్మ చేసే వంటకాలను బాగా మిస్ అయ్యాడు. ఆ లోటు నుంచే ఈ ఏఐ రోబోట్‌ను సృష్టించాడు!

తార్‌మార్ తక్కెడ మార్



'రోడ్డుపై నడుస్తుంటే రోడ్డు పైనే–పుడ్డు తింటుంటే పుడ్డు పైనే దృష్టి పెట్టాలి' అని చెప్పడానికి ఏ తత్వవేత్త అక్కర్లేదు. అదొక సహజ విషయం. అయితే ఈ బిజీబిజీ గజిబిజీ లైఫ్‌లో అన్నీ తార్‌మార్ తక్కెడ మార్ అవుతున్నాయి. బెంగళూరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడిపై ఎన్నో జోక్స్ ఉన్నాయి. వాటి సంగతి ఎలా ఉన్నా ఒక వ్యక్తి ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన ఈ ఫొటో మాత్రం తెగ వైరల్ అయింది. 7.32 లక్షల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. దక్షిణ బెంగళూరులో టూ–వీలర్ ర్యాపిడో(బైక్ ట్యాక్సీ సర్వీస్)పై వెళుతున్న యువతి ఒకరు లాప్‌టాప్‌పై పనిచేస్తుంది. ఈ వైరల్ ఫొటో నేపథ్యంలో అంతర్జాల వాసులు పని ఒత్తిడి, సాధ్యం కాని డెడ్‌లైన్‌లు, హసిల్ కల్చర్ గురించి చర్చించారు. ఒక యూజర్ గత నెల వైరల్ అయిన వీడియో పోస్ట్ చేశాడు. సదరు ఈ వీడియోలో సినిమా హాల్లో యువ ఉద్యోగి ఒకరు ఒకవైపు సినిమా చూస్తూనే మధ్యమధ్యలో లాప్‌టాప్‌పై వర్క్ చేస్తూ కనిపిస్తాడు!!

ఆమె ఊరి పేరు... ప్రపంచం

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'లింక్డ్ ఇన్'లో క్రియేటర్‌గా పని చేసేది ఢిల్లీకి చెందిన ఆకాంక్ష మొంగా.

తన పాషన్, ప్రాణం ట్రావెలింగ్. అయితే ఉద్యోగ బాధ్యతల వల్ల 'ఇంటి నుంచి ఆఫీసుకు–ఆఫీసు నుంచి ఇంటికి' మాత్రమే జీవితం పరిమితమైపోయింది.

రొడ్డకొట్టుడు జీవనశైలితో విసిగిపోయిన ఆకాంక్ష తన పాషన్‌కు తిరిగి ప్రాణం పోసింది. ఉద్యోగానికి రాజీనామా చేసి బ్యాగు సర్దుకొని బయలుదేరింది. కంటెంట్ క్రియేటర్‌గా మారింది. సోషల్ మీడియాలో వందల మందితో తనదైన కమ్యూనిటీని సృష్టించుకుంది. పన్నెండు దేశాలు తిరిగిన ఆకాంక్ష ఆరుమంది సభ్యులతో 'ట్రావెల్ ఏ మోర్' పేరుతో ఒక గ్రూప్‌ను క్రియేట్ చేసింది.

తాజాగా... ట్విట్టర్‌లో ఆమె చేసిన పోస్ట్ వైరల్ అయింది. ఎంతోమందికి ఇన్‌స్పైరింగ్‌గా నిలిచింది.

'ఒక విషయంపై పాషన్ ఉండి కూడా దానికి దూరం అవుతూ, మనసులోనే కుమిలిపోయేవారు ఎందరో. అలాంటి వారికి ఆకాంక్ష కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. కొత్త దారి చూపించింది'

'డెస్క్ టు డెస్టినేషన్స్'... ఇలాంటి కామెంట్స్ ఎన్నో నెటిజనుల నుంచి వచ్చాయి.



హెల్త్



బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్ అంటే..?

మన దేహంలోని ద్రవాలకు కొంత ఒత్తిడి ఉంటుంది. ఉదాహరణకు రక్తం కొంత ఒత్తిడితో ప్రవహిస్తుంది. అదే బ్లడ్ ప్రెషర్. అలాగే కంటిలో ఉండే ద్రవం 'ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్' కొంత ఒత్తిడిని కలిగిస్తూ అక్కడి లెన్స్ స్థిరంగా ఉండేందుకు తోడ్పడుతుంది.

ఉండాల్సిన ఒత్తిడికి మించితే రక్తం విషయంలో హైబీపీ, ఇంట్రా ఆక్యులార్ ప్రెషర్‌తో గ్లకోమా వస్తాయి. అలాగే మెదడును పుర్రెలో సురక్షితంగా ఉంచేందుకు అక్కడి 'సెరిబ్రోస్పైనల్ ఫ్లుయిడ్' కూడా నిర్ణీతమైన ఒత్తిడిని కలిగి ఉంటుంది. ఆ ఒత్తిడి కూడా నిర్ణీతంగా ఉండాల్సిన దానికంటే ఎక్కువైతే కలిగే అనర్థమే 'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్'. దాని గురించి అవగాహన కల్పించేదే ఈ కథనం.

ఈ సమస్యనే 'ఇడియోపథిక్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్' అని కూడా అంటారు. ఈ సమస్య ఏ కారణంగా వస్తుందో తెలియనందున ఇలా 'ఇడియోపథిక్'గా పేర్కొంటారు. మెదడులో ట్యూమర్‌లాంటివి ఏవీ లేకుండానే ట్యూమర్ ఉన్నప్పుడు కనిపించే లక్షణాలన్నీ ఉంటాయి కాబట్టి దీన్ని 'సూడో ట్యూమర్ సెరెబ్రై' అని కూడా అంటారు.



ఎలా వస్తుందంటే...?

మెదడు న్యూరాన్స్ నీరు చేరడం వల్ల ఉబ్బుతాయి. దాంతో మెదడు పరిమాణం పెరుగుతుంది. మెదడు మన పుర్రెలోని ఫిక్స్‌డ్ ప్రదేశంలో ఉంటుంది కాబట్టి... పరిమాణం పెరగగానే చుట్టూ ఉండే ద్రవం మీద ఒత్తిడి పెరుగుతుంది. ఆ ఒత్తిడి మళ్లీ తిరిగి మెదడు మీదే పడుతుంది. ఫలితంగా ఈ సమస్య వస్తుంది.

హానికరం కాదుగానీ...

'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్'తో తక్షణం ప్రాణాపాయం ఉండదుగానీ తీవ్రమైన తలనొప్పిని, తాత్కాలిక దృష్టిలోపాన్ని తెచ్చిపెట్టే అవకాశం ఉంది.

లక్షణాలు : ● తీవ్రమైన తలనొప్పి ● చూపు క్రమంగా మసకబారడంతో పాటు... ● కొందరిలో వాంతులు ● స్థిమితంగా ఉండలేకపోవడం ● ఒకటే వస్తువు రెండుగా కనిపించడం ● తల తిరగడం, ● కళ్లు తిరగడం, ● టిన్నైటస్ కేసుల్లోలాగా చెవిలో హోరు వంటి లక్షణాలూ కనిపిస్తాయి. కొన్నిసార్లు ఫిట్స్ రావచ్చు. చాలా అరుదుగా కోమాలోకి వెళ్లే కొందరిలో దీంతో ప్రమాదమూ ఉండవచ్చు.

ఖచ్చితమైన నిర్ధారణ కోసం: తొలుత డాక్టర్లు ఎమ్మారై స్కాన్ చేసి చూసి, అందులో ఏ సమస్యా కనిపించనప్పుడు వెన్ను నుంచి నీరు తీసి పరీక్షకు పంపిస్తూ, దాని ఒత్తిడినీ కొలుస్తారు. ఆ ఒత్తిడిని సెరిబ్రోస్పైనల్ ఫ్లుయిడ్ ప్రెషర్ అంటారు. అది పెరగడాన్ని గుర్తిస్తే... ఇది 'బినైన్ ఇంట్రాక్రేనియల్ హైపర్‌టెన్షన్' అని తెలుస్తుంది.

చికిత్స : తొలుత బీఐహెచ్‌కు కారణాన్ని తెలుసుకుని, దాన్నిబట్టి ఒత్తిడిని నార్మల్‌కు తీసుకురావాలి. ఉదాహరణకు థైరాయిడ్ సమస్య వల్ల ఇది వస్తే ఆ సమస్యను చక్కదిద్దాలి. స్టెరాయిడ్స్ మందుల వల్ల ఈ సమస్య వస్తే ఆ మందుల్ని, ఏ ప్రయోజనం కోసం వాడుతున్నారో తెలుసుకుని, వాటిని మార్చి అదే ప్రయోజనాన్నిచ్చే ఇతర మందులు వాడాల్సి ఉంటుంది.

సాధారణంగా మెదడులోని ద్రవం (సీఎస్ఎఫ్) ప్రెషర్‌ను తగ్గించేందుకు డయామాక్స్ అనే టాబ్లెట్‌ను ఇస్తారు. ఒత్తిడి తగ్గినా, మసకబారిన చూపు మాత్రం వెంటనే మెరుగుపడకపోవచ్చు. ఇందుకు కొంత సమయం పట్టవచ్చు. మూడు నెలలు చికిత్స తీసుకుంటే ఈ సమస్య దాదాపుగా తగ్గుతుంది.

చాలాకొద్దిమందిలో అంటే 10 శాతం మందిలో మూడు నెలల పాటు చికిత్స తీసుకున్నా చెప్పుకోదగ్గ మార్పు ఉండదు. ఇలాంటి వారికి వెన్నుపాము నుంచి పొట్టలోకి సెరిబ్రోస్పినల్ ఫ్లుయిడ్ దిశను ఓ ట్యూబు సహాయంతో మార్చేలా చేసి, తద్వారా మెదడుపై ఒత్తిడిని తగ్గించే 'లంబో పెరిటోనియల్ షంట్' అనే చికిత్స చేస్తారు.

నివారణ / శాశ్వత పరిష్కారం : మందులతో కలిగే ఉపశమనం కూడా ఒక్కోసారి తాత్కాలికం కావచ్చేమోగానీ... ఈ సమస్య కాస్త ఊబకాయం ఉన్నవారిలో కనిపిస్తుంటుంది. వారు తమ బరువులో పది శాతం తగ్గించుకుని, ఉండాల్సిన బరువును కలిగి ఉంటే అది సమస్య నివారణకే కాకుండా, శాశ్వత పరిష్కారంగా పనిచేస్తుంది. అలాగే మహిళలు ఈస్ట్రోజెన్ మాత్రలు వాడుతుంటే, వారు ఆ మాత్రలను ఆపేయాలి.


డా॥ బి. చంద్రశేఖర్‌రెడ్డి
సీనియర్ న్యూరోఫిజిషియన్

ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ)
ఊపిరితిత్తులు సాగే గుణం కోల్పోతే..?

పీల్చేటప్పుడు గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది. వెళ్లాక ఊపిరితిత్తులు సాగుతాయి. ఊపిరితిత్తులకు ఇలా సాగే గుణం ఉంటుంది. అంతే కాదు... ఈ గుణంతో పాటు అనేకానేక గాలి గదులు ఉండటం వల్ల దేహంలోని అన్ని అవయవాల్లోకెల్లా నీళ్లలో తేలేవి ఊపిరితిత్తులే. కానీ ఒకవేళ ఊపిరితిత్తులు తమకున్న ఈ సాగే గుణాన్ని కోల్పోతే? గాలి లోపలికి ప్రవేశించలేదు. దాంతో మెదడులాంటి కీలక అవయవాలకు ఆక్సిజన్ అందదు. ఊపిరితిత్తులు తమకు ఉన్న సాగే గుణాన్ని (ఎలాస్టిసిటీని) కోల్పోయేలా చేసే జబ్బే 'ఇంటస్టిషియల్ లంగ్ డిసీజ్' (ఐఎల్‌డీ). దీన్నే ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్ అని కూడా అంటారు. ఏ వయసు వారిలోనైనా ఇది రావచ్చు. అయితే మధ్య వయస్కులు, వృద్ధుల్లో ఎక్కువ. ఈ ఐఎల్‌డీ లేదా లంగ్ ఫైబ్రోసిస్‌పై అవగాహన అవగాహన కల్పించే కథనమిది.

ఐఎల్‌డీ / లంగ్ ఫైబ్రోసిస్‌లో సాధారణంగా రెండు రకాలు ఉంటాయి. అవి...

1. పుట్టుకతోనే ఐఎల్‌డి ఉండటం: దీన్ని ఇడియోపథిక్ ఫైబ్రోసిస్ అంటారు. దీనికి నిర్దిష్టమైన కారణం ఉండదు. వంశపారంపర్యంగా వస్తుంది. తీవ్రమైన ఆయాసం, దగ్గుతో ఇది బయటపడుతుంది. మంచి వయసులో ఉన్నప్పుడూ ఆయాసం వస్తుంటుంది. ప్రతి ఒక్కరిలోనూ జీవితంలోని ఏదో ఓ దశలో దగ్గు, ఆయాసం రావడం సహజమే కావడంతో చాలామంది దీన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఫలితంగా జబ్బు ముదిరి గుండె మీద దుష్ప్రభావాలు కలిగాక... బయటపడుతుంది.

2. సెకండరీ ఐఎల్‌డీ : ఇదో ఆటో ఇమ్యూన్ డిసీజెస్ అంటే... సొంత రోగనిరోధక శక్తి తమపైనే దుష్ప్రభావాలు చూపడం వల్ల వచ్చే రుమటాయిడ్ ఆర్థ్రైటిస్, స్క్లీరోడెర్మా, లూపస్, సోరియాసిస్ వంటి చర్మ, కీళ్ల సంబంధమైన జబ్బులు ఉన్నవారిలో చివరిదశలో... లంగ్స్‌కు ఉండే సహజమైన సాగే గుణం తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. అందుకే ఆటో ఇమ్యూన్ డిసీజెస్ ఉన్నప్పుడు సెకండరీ ఐఎల్‌డీ అభివృద్ధి చెందిందా అని పరీక్షించుకోవడం అవసరం.

ఇడియోపథిక్ ఐఎల్‌డీని నివారించడం సాధ్యం కాదు. కానీ... సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ జరిగి, తగిన చికిత్స తీసుకుంటే వ్యాధిని పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చు. ఇక సెకండరీ ఐఎల్‌డీ విషయానికి వస్తే... సమస్యకు కారణాన్ని గుర్తించడం, లంగ్స్‌కు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించడం, త్వరితంగా వ్యాధి నిర్ధారణతో మంచి ఫలితాలు పొందవచ్చు.


డాక్టర్
రమణ ప్రసాద్
సీనియర్ పల్మనాలజిస్ట్

లక్షణాలు : ● మొదట దగ్గు అందునా ప్రధానంగా పొడి దగ్గు వస్తుంటుంది. శరీరం ఏమాత్రం కష్టపడ్డా దగ్గు, ఆయాసం రావడం, అవి తీవ్రం కావడం జరుగుతుంది. ఆయాసం రాత్రి వేళల్లో కంటే పగలే ఎక్కువ. మామూలుగా అలర్జీ లేదా ఆస్తమా వంటి కేసుల్లో ఆయాసం రావడం పగటి కంటే రాత్రుళ్లు ఎక్కువ. కానీ ఇలా రివర్స్‌లో ఉండటమే ఐఎల్‌డీ కేసుల్లో ప్రత్యేకత. ● కాళ్లలో వాపు, నిద్రలేమి, నీరసం, కడుపులో నొప్పి వస్తాయి. అప్పటికీ నిర్లక్ష్యం చేస్తే రక్తంలో ఆక్సిజన్ తగ్గిపోవడంతో పాటు కార్బన్‌డైయాక్సైడ్ మోతాదులు ప్రమాదకరమైన స్థాయికి పెరుగుతాయి. దాంతో మెదడుపై దుష్ప్రభావాలు పడి, సంబంధిత లక్షణాలు వ్యక్తమవుతాయి. అంటే... బాగా మత్తుగా అనిపించడం, గురక రావడం, జీవీలో హెచ్చుతగ్గులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ● కొన్నిసార్లు ఫిట్స్ రావడమూ జరగవచ్చు. పై లక్షణాలు కనిపించిన తర్వాత కూడా చికిత్స తీసుకోకపోతే నాలుగైదేళ్లలో ఊపిరితిత్తుల ఫెయిల్యూర్‌తో రోగి చాలా ప్రమాదకరమైన పరిస్థితికి వెళ్తాడు.

చికిత్స : ఐఎల్‌డీని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. అయితే మంచి చికిత్సతో జీవితకాలాన్ని పొడిగించడంతో పాటు, దీని వల్ల కలిగే సమస్యల్ని చాలావరకు తగ్గించవచ్చు. చికిత్సలో ప్రధానంగా స్టెరాయిడ్స్ వాడాల్సి ఉంటుంది. స్టెరాయిడ్స్ అనగానే అనేక అపోహలతో బాధితుల్లో చాలామంది చికిత్సను నిరాకరిస్తుంటారు. ఫలితంగా జబ్బు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. స్టెరాయిడ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను నివారించేందుకు క్యాల్షియమ్ ట్యాబ్లెట్స్, యాంటాసిడ్స్ కూడా ఇస్తారు. అన్ని రకాల పోషకాలు ఉండే సమతులాహారాన్ని సూచిస్తారు.

ఆక్సిజన్ థెరపీ : ఐఎల్‌డీ చికిత్సలో ఆక్సిజన్ థెరపీని ఉపయోగిస్తారు. రక్తంలో ఆక్సిజన్ పాళ్లు పెంచడం ఈ థెరపీ ప్రధాన ఉద్దేశం. ఆక్సిజన్ ఇవ్వడం వల్ల లంగ్స్ మీద శ్రమ తగ్గుతుంది. ఊపిరితిత్తులు మందులకు సక్రమంగా రెస్పాండ్ అవుతాయి. దీనితో మంచి ఫలితాలూ వస్తాయి.

ఆక్సిజన్ థెరపీని రెండు రకాలుగా ఇవ్వవచ్చు.

1. సిలెండర్స్ ద్వారా : సంప్రదాయ ఆక్సిజన్ సిలెండర్స్‌తో ఇవ్వడం ఒక ప్రక్రియ. ఇందులో ఒకసారి ఆక్సిజన్ ఇవ్వడం మొదలయ్యాక తిరిగి నింపడానికి వ్యవధి అవసరం. దాంతో ప్రస్తుతం దీనికి అంత ఆదరణ లేదు.


2. కాన్సంట్రేషన్ మెషిన్ ద్వారా : మన వాతావరణంలోని ఆక్సిజన్‌నే అందిస్తూ, అవసరమైతే పెంచుకుంటూ, వీలైతే తగ్గించుకుంటూ... ఇలా అవసరమైన మోతాదును ఇవి సరఫరా చేస్తాయి. వీటిని ఎక్కడికైనా తీసుకెళ్లవచ్చు. కరోనా / కోవిడ్ తర్వాత ఆక్సిజన్ కాన్సంట్రేషన్ మెషిన్లపై అవగాహన పెరిగిన విషయం తెలిసిందే.

ఈ థెరపీని ఆస్తమా రోగుల్లో, సిగరెట్ తాగడం వల్ల వచ్చే సీఓపీడీ రోగుల్లో చాలా జాగ్రత్తగా ఇవ్వాల్సి ఉంటుంది. ఆస్తమా/స్మోకింగ్ అలవాటు ఉండి, ఆక్సీజన్ థెరపీ తీసుకునే బాధితులు డాక్టర్ల పర్యవేక్షణలోనే ఆక్సిజన్ థెరపీని తీసుకోవాలి.



నిర్ధారణ పరీక్షలు : ● ఎక్స్–రే పరీక్షతో ఐఎల్‌డీని గుర్తించవచ్చు. ఇందులో రెటిక్యులార్ నాడ్యుల్స్ అంటే... చిన్న చిన్న కణుతులు కనిపించినప్పుడు హై రెజల్యూషన్ సీటీ – చెస్ట్' పరీక్ష ద్వారా జబ్బును నిర్ధారణ చేస్తారు. ● రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్క్లీరోడెర్మా, లూపస్ డిసీజ్, సొరియాసిస్ లాంటి చర్మం, కీళ్ల సంబంధమైన జబ్బులు ఉన్నవారికి ప్రతి ఆర్నెల్లకోసారి ఎక్స్–రే పరీక్ష నిర్వహించి, అనుమానం ఉన్నప్పుడు హై–రెజల్యూషన్ సీటీతో ఈ జబ్బును కనుగొంటారు. ● నిర్ధారణ తర్వాత జబ్బు తీవ్రత, దాని దుష్పరిమాణాలను తెలుసుకోవడం కోసం టూ–డీ ఎకో, ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ (ఏబీజీ) వంటి పరీక్షలు చేస్తారు. ఏబీజీ పరీక్షతో ధమనుల్లో మంచి రక్తంలో ఆక్సిజన్, కార్బన్‌డైయాక్సైడ్ మోతాదులు ఎలా ఉన్నాయో డాక్టర్లు తెలుసుకుంటారు ● పై పరీక్షలతో పాటు ఆటో ఇమ్యూన్ జబ్బులు తెలుసుకోడానికి చేయించాల్సిన పరీక్షలు అంటే... ఆర్ఏ ఫ్యాక్టర్, ఏఎన్ఏ, ఎల్ఈ సెల్స్, యాంటీ డీఎస్ డీఎన్ఏ, సీఆర్‌పీ వంటి పరీక్షలు తప్పనిసరి. ప్రైమరీ ఐఎల్‌డీ ఉన్నవారి కంటే... ఆటో ఇమ్యూన్ జబ్బుల వల్ల ఐఎల్‌డీ వచ్చిన వారిలో చికిత్స వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

మెడి టిప్
పండ్లా, పండ్ల రసాలా? దంతాల ఆరోగ్యం బాగుండాలంటే...



పండ్లరసాలు బాగా నీరసంగా ఉన్న వారు మాత్రమే తీసుకోవాలి. కానీ ఆరోగ్యవంతులు పండ్ల రసాలు తాగడం కంటే తాజా పండ్లు తినడమే మంచిది. నిజానికి పండ్లరసాలు తాగడం వల్ల దంతాలకు హాని జరిగే అవకాశం ఉంది. పండ్లరసాల్లోని చక్కెర పళ్లను దెబ్బతీసే అవకాశాలు ఎక్కువ. అలాగే పుల్లటి పండ్లలోని సిట్రిక్ యాసిడ్ వంటి వాటితోనూ దంతాలు దెబ్బతినవచ్చు. అందువల్ల పండ్ల నుంచి అందే పోషకాలు, విటమిన్లు కావాల్సినవారు వాటిని జ్యూస్‌లా తాగడం కంటే కోసుకు తినడం మంచిది. ఇక ఆరోగ్యం అంతగా బాగాలేని వారు, దంతాలతో నమలలేని వారు మాత్రమే పండ్లరసాలు తీసుకోవాలి. అయితే వీరంతా ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. జ్యూస్‌లో ఎట్టిపరిస్థితుల్లోనూ చక్కెర కలుపుకోవద్దు. అలాగే జ్యూస్ తాగిన వెంటనే తగినన్ని నీళ్లతో పుక్కిలిస్తూ, నోరు బాగా శుభ్రంగా కడుక్కోవాలి. అప్పుడే దంతాల ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.